ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

కశ్మీర్‌లో ఘోర ప్రమాదం
కారు లోయలో పడి 10 మంది మృతి

2లో..

సంపుటి: 1 | సంచిక: 354 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 30 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

రేవంత్‌తో కేకే సమావేశం
పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం

హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో సీనియర్ నేత , బీఆర్ఎస్ ఎంపీ కే. కేశవరావు సమావేశం అయ్యారు. డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డితో కలిసి సీఎం నివాసానికి వెళ్లి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దీప్‌దాస్ మున్షీ కూడా పాల్గొన్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేయబోతున్నట్టు ప్రకటించి 24 గంటలు కాక ముందే కేకే నేరుగా సీఎంతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన కుమార్తె విజయలక్ష్మితో కలిసి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్టు ప్రకటించారు. అయితే ముందుగా విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్‌లో చేరబోతున్నారని... తర్వాత తాను ఎప్పుడు పార్టీలో చేరాలన్నది నిర్ణయించుకుంటానన్నారు. అందులో భాగంగానే సీఎం రేవంత్‌తో కేకే సమావేశమయ్యారు. ఈ భేటీలో పలువురు కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్టు చెప్పుకుంటున్నారు. అదే టైంలో కేకే చేరిక అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆయన సోనియా గాంధీ ఆపాయింట్‌మెంట్ కోరినట్టు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని చూస్తున్నారట. ప్రస్తుతం ఎంపీగా ఉన్న కేకే కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత ఎలాంటి పాత్ర ఉంటుందనే ఆసక్తిగా మారింది. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న వారందరిలో చాలా సీనియర్ ఆయన. అలాంటి వ్యక్తిని పార్టీలోకి తీసుకురావడమే కాకుండా ఆయనకు తగిన రీతిలో గౌరవించాలని అనుచరులు అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కేకే చేరిన తర్వాత జనరల్ సెక్రటరీ చేశారు కేసీఆర్. అంతే కాకుండా ఎంపీగా కూడా రెండుసార్లు అవకాశం కల్పించారు. ఇప్పుడు మరి కాంగ్రెస్‌లో ఎలాంటి పాత్ర ఉంటుందనేది ఆసక్తిగా మారింది.

జైల్లో చిప్పకూడే
కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం): తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై తొలిసారి స్పందించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శుక్రవారం గాంధీభవన్‌లో వాల్మీకి, బోయలతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగియగానే వాల్మీకి, బోయల డిమాండ్లు నెరవేరుస్తామన్నారు. గద్వాల్, ఆలంపూర్ ప్రాంతంలోని బోయల గురించి తనకు తెలుసన్నారు. ఇప్పుడు అందరూ ఒకవైపు రండి.. మన ప్రభుత్వం ఉందన్నారు. ఢిల్లీలో కూడా మన పరిపాలనను అభినందిస్తున్నారని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఎవరు ఏ సమస్య వచ్చినా.. వాటి పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే కుట్ర జరుగుతోందన్నారు. రేవంత్ రెడ్డిని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్ ఏకమయ్యాయని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాకు డీకే అరుణ ఏం చేశారని ప్రశ్నించారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు జెండాలు జత కట్టడమే వారి ఏజెండా – సీఎం జగన్ పాలమూరు ప్రాజెక్టుకు డీకే అరుణ జాతీయ హోదా తీసుకురావచ్చు కదా అని అన్నారు. కానీ, పార్టీలో మాత్రం జాతీయ పదవి తెచ్చుకున్నారని డీకే అరుణపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఎంపీ

..మిగతా 2లో

మోడీ, బిల్ గేట్స్ చర్చ
ఇండియాలో టెక్నాలజీ పురోగతిపై ప్రశంసలు

న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రభాత ఉదయం): ఇండియాలో టెక్నాలజీ పురోగతిని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ ప్రశంసించారు.ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆవిష్కరణలో ఇండియా పాత్రను బిల్ గేట్స్ అభినందించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిల్స్ గేట్స్ శుక్రవారం నాడు పలు అంశాలపై చర్చలో పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఎఐ), వాతావరణ మార్పులు, మహిళా సాధికారిత వంటి అంశాలపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చర్చించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో పోస్టు చేశారు మోడీ. %పాఠశాలల్లో ఉ పాధ్యాయుల కొరతను అధిగమించడానికి టెక్నాలజీని వాడాలని తాను భావించినట్టుగా మోడీ చెప్పారు.అలాగే మైండ్ సెట్ను కూడ మార్చాలని తాను భావించినట్టుగా మోడీ పేర్కొన్నారు. జీ20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వాడుకున్న విషయాన్ని మోడీ గుర్తు చేశారు. జీ 20 సదస్సు లక్ష్యాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చినట్టుగా తాను విశ్వసిస్తున్నానని మోడీ పేర్కొన్నారు.జీ 20 సదస్సును భారత్ అద్భుతంగా నిర్వహించిందని బిల్ గేట్స్ ప్రశంసలు కురిపించారు. దేశంలో డిజిటల్ విప్లవరం గురించి మోడీ మాట్లాడారు. ఇండోనేషియాలో జరిగిన జీ 20 సమ్మిట్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు దేశంలో డిజిటల్ విప్లవం గురించి ఉత్సాహాన్ని చూపిన విషయాన్ని ప్రధాని మోడీ ప్రస్తావించారు. ఇండియాలో డిజిటల్ ప్రభుత్వం ఉందని బిల్ గేట్స్ ప్రశంసలు కురిపించారు. భారతదేశం సాంకేతికతను స్వీకరించడమే కాదు, వాస్తవానికి కూడ దారి చూపుతుందని బిల్ గేట్స్ పేర్కొన్నారు.గ్రీన్ జీడీపీని అభివృద్ధి చేసుకోవడంలో దృష్టి పెడతామని మోడీ

..మిగతా 2లో

టెలిగ్రాఫ్ చట్టం కింద
దేశంలో తొలి కేసు తెలంగాణలోనే

2

మళ్ళీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్న
పార్టీలోకి రానీయం
కేకే, కడియం శ్రీహరి పార్టీ మార్పుపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది బీఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు కారు దిగి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. ఈ అంశంపై పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రియాక్ట్ అయ్యారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేకే, కడియం ఇలాంటి నాయకులు పార్టీ కష్ట కాలంలో వదిలిపెట్టి వెళ్తున్నారని, పోయే నాయకులు వెళ్లేటప్పుడు కొన్ని రాళ్లు వేసి వెళ్తారని, అలాంటి వాళ్లు చేస్తున్న విమర్శలపైన వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నానని కేటీఆర్ అన్నారు. పార్టీ కోసం, నాయకుల కోసం పనిచేసిన కార్యకర్తల కోసం నేను స్వయంగా వస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటానని కేటీఆర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 2014లో విశ్వేశ్వర్ రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎంపీగా చేశామని, ఆ తర్వాత 2019లో రంజిత్ రెడ్డి ని కూడా ఎంపీ చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కవిత అరెస్ట్ అయితే నవ్వుకుంటూ విమర్శలు చేస్తూ ఇతర పార్టీలకు వెళ్తున్నారని ఆరోపిస్తూ.. ఇదే మహేందర్‌రెడ్డి, రంజిత్ రెడ్డిలు మళ్ళీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్న పార్టీలోకి రానీయం కేటీఆర్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు

..మిగతా 2లో

ఆకులు రాలే కాలం
కొత్త చిగురు మళ్లీ పార్టీలోకి వస్తుంది
పార్టీ మారుతున్న నేతలపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం): కొంత మంది రాజకీయ అవకాశవాదులు, పవర్ బ్రోకర్లు పార్టీని వీడి పోతున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇలాంటి పరిస్థితి ఏమీ బీఆర్ఎస్ కు కొత్తేమీ కాదని.. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు పట్టుమని 10 మంది కూడా పార్టీలో లేరని.. అయినా కేసీఆర్ మొక్కవోని ధైర్యంతో ప్రత్యేక రాష్ట్రం తెచ్చి చూపించారని ప్రశంసించారు. ఆనాడు ఉద్యమ సమయంలో కేసీఆర్ పక్కన ఉన్న నాయకులను కాంగ్రెస్ వాళ్లు ఇలాగే కొన్నారని మండిపడ్డారు. హస్తం పార్టీ నాయకులను కొనవచ్చని.. కానీ ఉద్యమకారులు, కార్యకర్తలను కొనలేరని అన్నారు. 'పార్టీలోకి మధ్యలో వచ్చిన వారు

..మిగతా 2లో

కాంగ్రెస్‌కు మరో షాక్
రూ.1,700 కోట్లకు ఐటీ నోటీసులు



ఆదాయపు పన్ను శాఖ నోటీసులు

నాలుగేళ్ల అసెస్‌మెంట్‌లపై జరిమానా విధింపు

ఇప్పటికే బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఐటీ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఐటీ శాఖ స్తంభింపజేసింది. తాజాగా, రూ.1,700 కోట్లకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పన్ను నోటీసులను సవాల్ చేస్తూ ఆ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిన మర్నాడే ఈ పరిణామం చోటుచేసుకుంది. తాజా నోటీసు 2017-18 నుంచి

..మిగతా 2లో

కాంగ్రెస్‌లోకి కడియం
వరంగల్ ఎంపీ అభ్యర్థిపై ట్విస్ట్

న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి బీఆర్ఎస్ సీనియర్ నేత కే.కేశవరావు నిర్ణయించుకున్నారు. అదే సమయంలో మరో సీనియర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిక దాదాపు ఖరారైంది. కాంగ్రెస్‌లోకి ఆహ్వానిం చేందుకు

..మిగతా 2లో

కాంగ్రెస్‌కు మరో షాక్

మొదటి పేజీ తరువాయి...

2020-21 సంవత్సరాల అసెస్‌మెంట్‌కు సంబంధించిందని, పెనాల్టీ, వడ్డీ కూడా వేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదాయపు పన్ను అధికారులు రూ. 200 కోట్ల జరిమానా విధించి, ఖాతాలను స్తంభింపజేయడంతో కాంగ్రెస్ ఇప్పటికే తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటోంది. ఈ కేసులో హైకోర్టు నుంచి పార్టీకి ఎలాంటి ఉపశమనం లభించకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ తమను ఆర్థికంగా దెబ్బతీస్తోందని, ఐటీ అధికారులను తమకు వ్యతిరేకంగా ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఫిబ్రవరిలో, పార్టీ పన్ను రిటర్న్‌లలో తప్పిదాలను గుర్తించిన ఐటీ అధికారులు రూ. 200 కోట్లు జరిమానా విధించారు. ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ బకాయిలు చెల్లించాలని, వారి ఖాతాలను స్తంభింపజేయాలని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఉత్తర్వులు రావడంతో తమ నిధులను స్తంభింపజేస్తూ ట్రైబ్యునల్ ఉత్తర్వులు ఇవ్వడం 'ప్రజాస్వామ్యంపై దాడి'గా కాంగ్రెస్ అభివర్ణించింది. నాలుగు ఆర్థిక సంవత్సరాల పన్నుల పునః మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించడాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు గురువారం తిరస్కరించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చడం అనేది ఈ ఎన్నికలలో ప్రధాన అంశంగా మారుతోంది. ప్రత్యేకించి సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్లను రద్దు చేసిన తర్వాత వ్యక్తులు లేదా వ్యాపార సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది. బీజేపీకి అత్యంత లాభదాయకమైన పథకాన్ని రద్దు చేసిన తీర్పును కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు స్వాగతించాయి.

టెలిగ్రాఫ్ చట్టం కింద దేశంలో

తొలి కేసు తెలంగాణలోనే

హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం): ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ కేసులో బంజారాహిల్స్ పోలీసులు కొత్తగా టెలిగ్రాఫ్ చట్టాన్ని జోడించిన విషయం విధితమే. ఈ చట్టం కింద మన దేశంలో నమోదైన తొలి కేసు ఇదే కావడం గమనార్హం. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనంగా మారుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. తొలుత టెలిగ్రాఫ్ చట్టాన్ని ఇందులో పేర్కొనలేదు. కానీ, ఆ తర్వాత ఈ కేసులో టెలిగ్రాఫ్ చట్టాన్ని జతపరచాల్సి ఉంటుందని తెలియగానే అధికారులు ఈ చట్టాన్ని కూడా కేసులో జోడిస్తూ నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. నిజానికి టెలిగ్రాఫ్ చట్టం కింద దేశంలో ఇది వరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. బంజారాహిల్స్ పోలీసులు ఈ చట్టాన్ని కేసులో చేర్చడంతో తొలిసారిగా ఈ చట్టం కింద కేసు నమోదైనట్టయింది. దేశంలోనే ఈ చట్టం కింద తొలి కేసు తెలంగాణలోనే నమోదైంది. ఉగ్రవాదులు, దేశ విద్రోహ శక్తుల కుట్రలను భగ్నం చేయడానికి వీలైన అన్ని మార్గాలను దర్యాప్తు సంస్థలు ఉపయోగిస్తుంటాయి. ఈ క్రమంలో వారి ఫోన్ ట్యాపింగ్ చేసి కుట్రలను అడ్డుకోవడాన్ని చట్టం తప్పుపట్టదు. కానీ, సాధారణ పౌరులు, రాజకీయ నాయకులు, న్యాయ కోవిదులు, పాత్రికేయులు వంటివారి ఫోన్లు ట్యాపింగ్ చేయడం చట్టవిరుద్ధం. రాజ్యాంగం కల్పించే గోప్యత హక్కును కాలరాసే విధంగా ఏ సాధారణ పౌరుడి ఫోన్‌నైనా ట్యాపింగ్ చేయడం కుదరదు. ఫోన్ ట్యాపింగ్ చేయడానికి సంబంధిత చట్టాల కింద దర్యాప్తు సంస్థలు ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్‌కు ప్రభుత్వాలకు సరైన కారణాలు ఉండాలి. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే నిర్దిష్ట ప్రక్రియను అనుసరించి ఇందుకు అనుమతులు ఉంటాయి. ఉన్నతాధికారుల విజ్ఞప్తుల మేరకు సర్వీస్ ప్రొవైడర్ చట్టానికి లోబడే ఈ అవకాశాన్ని కల్పిస్తూ ఉంటాయి. దేశ సార్వభౌ

మత్వం, సమగ్రత, శాంతి సుస్థిరత, భద్రత, విదేశీ వ్యవహారాలు, వేరే దేశాలతో సంబంధాలపై ప్రభావం పడకుండా ఉంటూ.. ఏదైనా నేరాన్ని అడ్డుకునే క్రమంలో రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం ఫోన్ కాల్స్‌ను ఇంటర్‌సెప్ట్ చేయవచ్చు. అవసరమైతే ఆ డేటాను కంప్యూటర్‌లో స్టోర్ కూడా చేయవచ్చు. సాధారణంగా జాతీయ స్థాయిలో సీబీఐ, ఈడీ, ఎన్‌సీబీ, సీబీడీటీ, డీఆర్ఐ, రీసెర్చ్ ఏజెన్సీలు వంటి సంస్థలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయి. పౌరుల గోప్యత హక్కును ఉల్లంఘిస్తే.. ఇండి

ఆకులు రాలే కాలం

మొదటి పేజీ తరువాయి...

మధ్యలోనే వెళ్లిపోతున్నారు. అలా వెళ్లిన వారిని రేపటి రోజున కాళ్లు మొక్కినా తిరిగి పార్టీలోకి చేర్చుకోకూడదని నిర్ణయించాం. కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. ఇది ఆకులు రాలే కాలం. కొత్త చిగురు మళ్లీ పార్టీలోకి వస్తుంది.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. గులాబీ జెండాకు తొలి నుంచి అడ్డా దుబ్బాక గడ్డ.. ఉద్యమకారుల అడ్డాగా నిలిచిందని హరీష్ రావు అన్నారు. 'తొలి నుంచి బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్న దుబ్బాక ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. దుబ్బాకకు సాగునీరు, తాగునీరు తెచ్చింది బీఆర్ఎస్. కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ అబద్ధాలను, మోసాలనే ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. 6 గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో ఏదో జరిగిందని అబద్ధాలు ప్రచారం చేస్తోంది. హామీలు అమలు చేసే వరకూ కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపిస్తాం. కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం. సీఎం రేవంత్ ఇంకా ప్రతిపక్ష నాయకుడిలానే మాట్లాడుతున్నారు. మావవబాంబులా కాదు, మానవీయంగా ప్రవర్తించు రేవంత్ రెడ్డి!. వంద రోజుల పాలన చూసి ఓటేయమని రేవంత్ అడుగుతున్నారు. మరి ఎన్నికల హామీలను అమలు చేశారా? రూ.4 వేల పింఛన్, రైతుబంధు, వడ్లకు బోనస్ వచ్చిందా?. గడువులు దాటిపోయినా హామీలు ఏవీ అమలు కాలేదు. అందుకే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చురక పెట్టాలి.' అని ప్రజలకు పిలుపునిచ్చారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో బూటకపు హామీలిచ్చి గెలిచిన రఘునందన్ రావు కూడా మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి, రెండు ఎడ్లు, నాగలి ఏవేవో ఇస్తామని మాట తప్పారని మండిపడ్డారు. విద్యావంతుడైన, కలెక్టర్‌గా పని చేసిన బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఢిల్లీలో మన గళం బలంగా వినిపిస్తారని.. కేంద్రం నుంచి నిధులు తెప్పిస్తారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి అండగా నిలబడ్డ నాయకులు, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని హరీష్ స్పష్టం చేశారు.

జైల్లో చిప్పకూడే

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల తర్వాత సంపత్‌కు కాంగ్రెస్‌లో మంచి పదవి వస్తుందన్నారు. వాల్మీకి, బోయలను ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని రేవంత్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతోందని సీఎం రేవంత్ చెప్పారు. ఓటు విలువ తెలుసు.. అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినట్లు తెలిపారు. మీకు జైల్లో చిప్పకూడే: కేటీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్ ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి.. భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని ఆరోపించారు. ట్యాపింగ్ చేసి వింటే ఏమవుతుందని కేటీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఫోన్లు వినేందుకు వీళ్లకేం పని.. ఎవరైనా బరితెగించి ఇలా మాట్లాడుతారా? అని ప్రశ్నించారు. ట్యాపింగ్ చేసినవారు జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని సీఎం రేవంత్ హెచ్చరించారు.

సునీత మహేందర్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న సత్యం

మల్కాజ్ గిరిలో భారీ మెజార్టీ అందించాలనే లక్ష్యంగా ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారు

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి,మార్చి29 (ప్రభాత ఉదయం) మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఎంకెఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలంటే, కాంగ్రెస్ అధిష్ఠానం నమ్మకాన్ని నిలుపుకునేలా కూకట్ పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పట్నం సునీత మహేందర్ రెడ్డికి భారీ మెజారిటీ అందించేలా కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్ పల్లి తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్కాజ్ గిరిలో భారీ మెజారిటీ అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయడానికి పట్టుదలతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కూకట్‌పల్లి, మార్చి 29 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్. కే. ఎన్. ఆర్ గార్డెన్ లోనియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలోహౌ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలోకూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులుహౌతుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , పట్నంహౌమహేందర్ రెడ్డి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొట్టి వాడే కానీ చాలా గట్టివాడని వ్యాఖ్యానించారు. నేడు కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఎన్. కే. ఎన్. ఆర్ గార్డెన్ లో మల్కాజ్గిరి ఎంపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మర్చిపోరని గుర్తు చేశారు. తను సొంత బిడ్డల హక్కును చేర్చుకున్న నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాడని తెలిపారు. మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు .ఈ నలభై రోజులు కార్యకర్తలు కష్టపడి పని చేస్తే రాబోయే ఐదు సంవత్సరాల పాటు సంక్షేమ కార్యక్రమాలను తీసుకొని వచ్చి వారిని తలెత్తుకునే తిరిగే విధంగా పాలన ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు,బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి , శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , కాంగ్రెస్ స్టేట్ మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి మరియునియోజకవర్గంలోని అన్ని డివిజన్ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్‌లో ఘనంగా ప్రతిబింబ్ థీమ్ డే వేడుకలు

కూకట్‌పల్లి,మార్చి29 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీలోని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో శుక్రవారం స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రతిబింబ్ థీమ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తరగతుల వారీగా మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి, వారికి సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ కాన్సెప్ట్, డాన్స్ ప్రోగ్రామ్స్, స్కిట్ ప్రోగ్రామ్ లలో ఆసక్తిగా విద్యార్థులు పాల్గొన్నారు. స్టేజ్ ఫియర్, బాడీ లాంగ్వేజ్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, అదేవిధంగా విద్యార్థుల సబ్జెక్టుల నుండి పలు అంశాలను తీసుకొని, వాటికి స్పీకింగ్ అండ్ డాన్సును జోడించి వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా వాటర్ సైకిల్, ఫైవ్ ఎలిమెంట్, ఎలక్ట్రో మాగ్నెటిజం, జంక్ ఫుడ్స్, సేవ్ సాయిల్, సేవ్ గంగా, మ్యాథ్స్ మ్యాజిక్, ట్రాఫిక్ సిగ్నల్, ఫండమెంటల్ రైట్స్, వివిధ రకాల వృత్తులు, సోలార్ సిస్టం, పార్ట్స్ ఆఫ్ స్పీచ్ , సేవ్ బర్డ్స్ వంటి వాటి గురించి ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ వేడుకకు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు తో పాటు వారి సతీమణి సురభి దుర్గా వాణి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఇన్చార్జ్ లు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

గండిపేట, మార్చి29 (ప్రభాత ఉదయం) గండిపేట మండలంలోని నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 6 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు. నార్సింగి విద్యుత ఫీడర్ పరిధిలో గల నార్సింగి, సర్జన్ సింగ్ లేఅవుట్, క్యూబా మస్జిద్, సివిఆర్ హోటల్, నార్సింగి హైట్స్, వివేకానంద నగర్, నార్సింగి మార్కెట్, నార్సింగి పోలీస్ స్టేషన్ సమీపం, ఓం కన్వెన్షన్, బాలాజీ నగర్, రుక్ముద్దీన్ కాలనీ, మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుండి ఏడున్నర గంటల వరకు రాందేవ్ గూడ ,వెసెల్ల మెడోస్, తారామతి బారదారి, వన్ మోర్ నగర్, నిక్నాపూర్, మల్ నేక్నాపూర్, ఫ్లోటిల్ల అపార్ట్మెంట్, ఇవివి కాలనీ, ఫెయిర్ ఫ్రెండ్స్ కాలనీ, మార్వా టౌన్షిప్, రాయల్ ఫంక్షన్ హాల్, కేస్వ ఎంక్లేవ్,, ఆనంద పోయెట్రీ, అల్మాపూర్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం ఉదయం ఏడు గంటల నుండి 7:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యుత్తు పీటర్ పరిధిలోని స్నేహితులు పీరం చెరువు ,వాసంతి ఆనంద్ పార్క్, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం ఏడున్నర నుండి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రఘురామ కాలనీ, ఇంద్రారెడ్డి నగర్, పావని పటేల్స్, రాధానగర్, సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలలో వెస్టర్నుడు కాలనీ హైదర్ షాకోట్ లక్ష్మీ నగర్ హిమగిరి కాలనీ శాంతినగర్ ప్రాంతాలలో ఉదయం 6 నుండి 6:30 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మణికొండ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో...

మణికొండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు హనుమాన్ నగర్ శివపురి కాలనీ మర్రిచెట్టు పంచవటి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

పందుల పెంపకందారులకు నోటీసులు

గద్వాల,మార్చి29(ప్రభాత ఉదయం)గ్రామాలలో ఊరపందుల స్వైరవిహారంతో పంటలు నాశనమవుతున్నాయి. ఆరుగాలం కష్టించి పంటలను పండించే రైతుల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. వరిపంట చేతికొచ్చే సమయంలో ఊరపందులు పాడు చేస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గద్వాల మండలం చెనుగోనిపల్లి శివారులో పంటలు సాగు చేసిన రైతులకు ఊరపందుల బెడద నెలకొనడంతో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రామనర్సింహ్మ కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు గ్రామానికి 2కి.మీ దూరంలో పందుల పెంపకం సాగించాలని, పందులు పంటపొలాలను నాశనం చేయకుండా యాజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ పంవాయతీ కార్యదర్శి హెచ్చరికలు చేస్తూ నోటీసులు అందజేశారు. పందులను ఊరి బయటకు తరలించాలని పందుల యజమానులకు నోటీసులు ఇచ్చామని, ఆ నోటీసులను అతిక్రమించి ఎవరైనా పందులను వ్యవసాయ పొల్లాలో వదిలితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు.

కశ్మీర్‌లో ఘోర ప్రమాదం

కారు లోయలో పడి 10 మంది మృతి

జమ్మూ, మార్చి 29 (ప్రభాత ఉదయం): జమ్మూ కశ్మీర్‌లో ప్రయాణికులతో వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు లోయలోకి జారిపడి 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడ్డారు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ జిల్లాలోని బట్టేరీ చస్మా ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. జమ్మూ నుంచి కశ్మీర్ లోయకు ప్రయాణికులతో వస్తున్న టవేరా వాహనం జాతీయ రహదారి నుంచి ఒక్కసారిగా అదుపుతప్పి 300 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, సివిల్ క్విక్ రెస్పాన్స్ టీం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. కారులోంచి క్షతగాత్రులను బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే, ప్రతికూల వాతావరణం సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. వర్షం పడుతుంటంతో అతికష్టంతో వాహనంలోని మృతదేహాలను బయటకు తీస్తున్నామని, ఇప్పటి వరకూ ఎనిమిది నుంచి పది వరకూ గుర్తించాని అధికారులు తెలిపారు. లభ్యమైన ఐడీ కార్డులు ఆధారంగా జమ్మూ కశ్మీర్‌కు చెందిన బల్వాన్ సింగ్, బిహార్‌కు చెందిన విపిన్ ముఖియాలను గుర్తించామని చెప్పారు. అయితే, బాధితుల్లో ఎక్కువ మంది స్థానికేతరులే ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. రాంబన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ.. దాదాపు పది మంది ప్రాణాలు కోల్పోయారని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. ప్రమాదంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'ప్రయాణికుల వాహనం ప్రమాదానికి గురై 10 మంది చనిపోయిన విషయం తెలిసిన వెంటనే రాంబన్ జిల్లా కలెక్టర్ బసీర్ ఉల్ హక్‌తో మాట్లాడాను.. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, సివిల్ క్విక్ రెస్పాన్స్ దళాలు అక్కడకు చేరుకున్నాయి... సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. అధికారులతో తాను నిరంతరం మాట్లాడుతున్నాను.. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి' అని మంత్రి పోస్ట్ చేశారు.

కాంగ్రెస్‌లోకి కడియం

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ నేతల బృందం శుక్రవారం ఉదయం కడియం ఇంటికి వెళ్లింది. ఆ బృందంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీతో పాటు మల్లు రవి, సంపత్ కుమార్, రోహిన్ రెడ్డి ఉన్నారు. దాదాపు అరగంటకు పైగా కడియం నివాసంలో వీళ్లంతా సమావేశం అయ్యారు. అనంతరం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి, కావ్యలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించాం.. వీళ్లు అధికారికంగా మా పార్టీలోకి చేరతారు అని ప్రకటించారు దీపాదాస్ మున్షీ. అలాగే.. ఏఐసీసీ ప్రతినిధిగా దీపాదాస్ తమను కలిశారని కడియం చెప్పారు. ఏఐసీసీ, పీసీసీ నన్ను కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. నేను కాంగ్రెస్ లో ఇంకా చేరలేదు. నేను బీఆర్ఎస్ పార్టీ వీడడానికి చాలా కారణాలు ఉన్నాయి. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది కూడా ఇంకా డిసైడ్ కాలేదు. అనుచరులు, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా అని ఏఐసీసీ ప్రతినిధికి చెప్పా అని కడియం మీడియాతో అన్నారు.

కావ్య పేరు దాదాపు ఖరారు

ఇదిలా ఉంటే.. కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైంది. ఈ క్రమంలోనే.. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ సీటును కావ్య వద్దని చెబుతూ.. కేసీఆర్‌కు లేఖ రాసింది. మరోవైపు కడియం ఫ్యామిలీ కాంగ్రెస్‌లో చేరతుందనే ప్రచారం తెర మీదకు రాగానే.. వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ తరఫున కడియం శ్రీహరి పోటీ చేస్తారని అంతా భావించారు. అయితే ఆ సీటును కావ్యకే కాంగ్రెస్ పార్టీ కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో వీళ్లు చేరిన వెంటనే.. అభ్యర్థుల జాబితా ద్వారా కావ్య పేరును అధికారికంగా ప్రకటిస్తారని సమాచారం.

మోడీ, బిల్ గేట్స్ చర్చ

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు.జీవనశైలిలో మార్పులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చాట్ జీపీటీని ఉపయోగించడం మంచిదే కానీ, ఇది అలసత్వానికి దారి తీయకూడదని మోడీ పేర్కొన్నారు. నమో యాప్ ను ఎలా వినియోగించాల

రాజేంద్రనగర్ సర్కిల్‌లోని చర్చీలలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధనలు

పి అనిత

ఈ.సుష్మిత

డి.అమృత

బి.సంగీత

డి.సుష్మ

పాటలు పాడుతున్న క్వయర్ బృందం

ఎ. దానియేలు భీమయ్య

శాంతి

గుడ్ ఫ్రైడే గురించి వివరిస్తున్న మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్

ప్రార్థనలు చేస్తున్న సిస్టర్ సీహెచ్ ప్రభావతి

వాయిద్యాలు వాయిస్తున్న ముజిషియన్ టీమ్

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువ పై పలికిన ఏడు మాటలను ధ్యానించారు. 2024 సంవత్సరాలు పూర్వం తండ్రి అయిన దేవుని (యెహోవా) ఆజ్ఞానుసారం భూలోకానికి వచ్చిన ఏసుక్రీస్తు ముప్పై మూడున్నర సంవత్సరాలు నరావతారిగా జీవించి సర్వ మానవాళి పాప పరి హారార్థం కలువరి గిరిలో సిలువపై మరణించాలని గుర్తు చేసుకున్నారు. ఆయన సిలువలో పలికిన ఏడు మాటలు ఏడు మంది సభ్యులు వారి వారి చర్చీలలో వివరించారు.

రాజేంద్రనగర్ మన్నా చర్చిలో...

రాజేంద్రనగర్ లోని మన్నా ఫుల్ గాస్పల్ చర్చిలో రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి ల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ఆరాదనలు జరిగాయి . ఈ సందర్భంగా సిలువపై ఏసుప్రభు పలికిన ఏడు మాటలు సిస్టర్ పి అనిత, సిస్టర్ సుస్మిత, సిస్టర్ డి అమృత, కుమారి సంగీత, సిస్టర్ డి. సుష్మ, బ్రదర్ ఎ. డేనియల్ భీమయ్య , కుమారి శాంతి లు వివరించారు. ప్రార్థనలలో సిస్టర్ శోభ, కుమారి సుచరిత, బ్రదర్ ఈ అవినాష్ , సిస్టర్ ఎ.ఝాన్సీ, సిస్టర్ రాణి , సిస్టర్ ఉమా జాన్, సిస్టర్ మేరీ, సిస్టర్ సుజాత మధుకర్, బ్రదర్ డానీ, సిస్టర్ నిర్మల దానం, బ్రదర్ జాన్ , సిస్టర్ సరళ , సిస్టర్ మిస్మిత, కుమారి ఎ. స్నేహ, కుమారీ స్వప్న, కుమారీ ఎస్తేర్, బ్రదర్ డి సాయిలు , సిస్టర్ ఎ. మాధవి, కుమారి శ్రావణి లు పాల్గొన్నారు.

క్వయర్ బృందంచే

క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలాపన :

గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా బ్రదర్ శశిధర్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి, బ్రదర్ గిరిదాస్, సిస్టర్ స్నేహ, సిస్టర్ స్వప్న, సిస్టర్ సంగీత ప్రసన్న, సిస్టర్ మిష్మిత, సిస్టర్ , సిస్టర్ ఎస్తేర్ లు పాటలు పాడారు. మాస్టర్ ఎ. శశాంక్, మాస్టర్ ప్రిన్స్, మాస్టర్ అవినాష్ లు సంగీత వాయిద్యాలు వాయించారు.

సిలువపై యేసయ్య పలికిన ఏడు మాటలు

తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు కనుక వీరిని క్షమించు.

నేడు నీవు నాతో కూడా పరదేసులో ఉంది అని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను.

ఆయన తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడు ఒకచోట నిలిచియుండుట చూచి అమ్మా ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను . ఆయన తన శిష్యుని చూచి ఇదిగో నీ తల్లి అని అతనితో చెప్పెను. ఆ గడియ నుండి ఆశిష్యుడు ఆమెను తన ఇంట చేర్చుకొనెను. ఏలి ఏలి లామా సభక్తా అని పలికెను . ఆ మాటకు నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివని అర్థం.

నేను దప్పిగొనుచు న్నాన నేను .

యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను.

అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేక వేసి తండ్రి నీ చేతికి ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను . ఆయన ఇలా చెప్పి ప్రాణము విడిచెను.

సిలువలో యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలను విస్తరిస్తున్న రెవరెండ్ డాక్టర్ కే. నతానియెల్

బైబిల్ సందేశాలను వివరిస్తున్న సిస్టర్ జయశ్రీ

పాటలు పాడుతున్న సిస్టర్ జాయ్స్ నిస్సి

బుద్వేల్ బేతేస్తా మిషన్ గాస్పెల్ చర్చ్‌లో ఘనంగా శుభ శుక్రవారం ప్రార్థనలు

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం) : బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ లోని బెతస్థా మిషన్ గాస్పల్ చర్చ్ తో పాటు చింతల్ మెట్ , కవ్వగూడ ప్రాంతాలలో గల చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాదనలు ఘనంగా జరిగాయి. చర్చ్ నిర్వాహకులు రెవరెండ్ డాక్టర్ కె నతానియల్, సిస్టర్ జయశ్రీ ల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) ఆరాధన లు నిర్వహించారు . వారు మాట్లాడుతూ, ఏసుక్రీస్తు మరణం సకల మానవాళి కి విమోచనానిచ్చిందని గుర్తు చేశారు. యేసయ్య భూలోకానికి వచ్చి సర్వమానవాళి కోసం తన ప్రాణాన్ని బలిగా పెట్టారని గుర్తు చేశారు . ఆయన చేసిన త్యాగానికి ఫలితంగా ఏసుక్రీస్తును నమ్మిన విశ్వాసులు ఆయన వాక్యానుసారంగా జీవించాలని సూచించారు. ఏసుక్రీస్తులో నిజాయితీగా జీవిస్తే పరలోక రాజ్యానికి వారసులవుతారని తెలిపారు.

జీహెచ్ఎంసీ సిబ్బందిపై దాడి చేస్తున్న చిరు వ్యాపారులు

జీహెచ్ఎంసీ సిబ్బందిపై దాడి దృశ్యాలు

మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారి పిల్లర్ నెంబర్ 207 దగ్గర ఫుట్పాత్ పై అక్రమంగా కొందరు వ్యక్తులు వ్యాపారం చేస్తున్నారని వాటిని తొలగించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఆన్ లైన్ లో కొందరు ఫిర్యాదు చేయడం జరిగింది. రాజేంద్రనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ బండి మీద నిర్వహించే కార్మికులకు వాటిని తొలగించాలని ఆదేశాలు . ఇచ్చారు. శుక్రవారం అక్కడకి వెళ్లి మున్సిపల్ కార్మికులు కొబ్బరి బొండాలను ఎన్ ఫార్సుమెంట్ బండిలో వేస్తుంటే ఫుట్ పాత్ మీద వ్యాపారం చేసే ముగ్గురు వ్యక్తులు వచ్చి మున్సిపల్ కార్మికులపై రాళ్లతో, కట్టెలతో, కొబ్బరి బోండాలను తీసుకొని దాడి చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఇలాంటి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ రంగం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలపడం జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరి దారుణం. కార్మికుల పై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం కార్మికులపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుంది అని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనులు చెప్పడం ఒకటే కాదు వారిపై దాడులు జరిగితే అదే విధంగా స్పందించాలని అన్నారు. అధికారులు స్పందించకుంటే మున్సిపల్ కార్మికుల తోటి ఆందోళన ఆందోళన కార్యక్రమ%శీ% డైరీ ఫారం చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

హైదర్‌గూడలో టీడీపీ జెండా ఎగుర వేస్తున్న టీటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, తదితరులు

ఘనంగా టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం) : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాలను శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు . హైదర్ గూడ చౌరస్తాలో టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు పార్టీ జెండాను ఎగరవేశారు . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను వారు గుర్తు చేసుకున్నారు . హైటెక్ సిటీ లాంటి మహానగరాన్ని నిర్మించిన ఘనత తెలుగుదేశం కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమారం రాజ్ కుమార్ , ఎ. కృష్ణారెడ్డి , తామోదన్ రావు, శేఖర్ రెడ్డి, బాలప్ప తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఉప్పర్ పల్లి లోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న నందమూరి తారకరామారావు ను గుర్తు చేసుకున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఉప్పర్ పల్లి టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి

కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీపంలో మైనర్ బాలిక హత్య

రాజేంద్రనగర్, మార్చి29(ప్రభాత ఉదయం) : కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఓ మైనర్ బాలిక తలపై బండరాయితో మోది దారుణంగా హత్యచేసారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ హత్య గురువారం రాత్రి జరిగింది. శుక్రవారం ఉదయం వాకింగ్ కు వచ్చిన స్థానికులు ఓ మహిళ మృతదేహం పడి ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రాజేంద్రనగర్ ఏసీపీ టి. శ్రీనివాస్ కు సమాచారం ఇవ్వగా ఆయన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతురాలు జల్ పల్లి కి చెందిన మైనర్ బాలిక గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అక్రమ సంబంధమే హత్యకు దారితీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు అత్తాపూర్ కు చెందిన ఎలెక్ట్రిషియన్ మోయిన్ గా గుర్తించారు.

నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

శంషాబాద్, మార్చి29(ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని రామంజపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాను అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. జుకల్, ఎర్రకుంట తండ, కవేలి గూడ, బోటి గూడ ప్రాంతాలలో ఉదయం 7 గంటల నుండి ఏడున్నర గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

ఉప్పర్ పల్లి,కాటేదాన్ ల లో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

రాజేంద్రనగర్, మార్చి 29(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం సరఫరా లో అంతరాయం ఉంటుందని గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. శనివారం ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు గంగోత్రి పారిశ్రామిక ప్రాంతం అమ్మ గార్డెన్ టిఎన్జి వస్తారని గణేష్ నగర్ స్వప్న థియేటర్ ప్రాంతాలలో ఉదయం 8:30 గంటలకు 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

ఉప్పర్ పల్లి లో...

ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 8:00 నుండి 8:30 గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం సత్సంగ్ విహార్ గోల్డెన్ ఎయిడ్స్ జన చైతన్య ఫేస్ 2 3 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ హాథిరాం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరాలి.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలసిన రాజేంద్రనగర్ డివిజన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ గౌస్ అలీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ గౌస్ అలీ

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ అలీ శుక్రవారం గాంధీభవన్ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన రేవంత్ రెడ్డిని కలిశారు . డివిజన్ లో నివసిస్తున్న ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం సహకరించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మహమ్మద్ గౌస్ అలీ తెలిపారు. దానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు . రాజేంద్రనగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన మిద్దె శ్రీనివాసులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసిన మిద్దె శ్రీనివాసులు

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం) : గాంధీభవన్ లో శుక్రవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని టీ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కలిశారు. పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించాడని మిద్దె శ్రీనివాసులు తెలిపారు.


గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సోమిడి బాల పోచయ్య

సొంత గూటికి చేరుకున్న సోమిడి బాలపోచయ్య

బుద్వేల్, మార్చి29(ప్రభాత ఉదయం) : బీఆర్ఎస్ నాయకుడు, అత్తాపూర్ నివాసి సోమిడి బాలపొచయ్య శుక్రవారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాల పోచయ్య తో పాటు ఆయన కుమారులు డాక్టర్ సంజయ్, సునీల్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలపోచయ్య మాట్లాడుతూ తన సొంత గూటికి వచ్చిన అనుభూతి కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పని చేశానని గుర్తు చేశారు.

మున్సిపల్ కార్మికులపై దాడి చేస్తున్న కొబ్బరి బొండం దుకాణ నిర్వాహకుడు

మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

రాజేంద్రనగర్, మార్చి 29(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికులపై ఫుట్పాత్ పై కొబ్బరిబండాలు విక్రయించే వ్యక్తి దాడి చేశారు. దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారి పై పిల్లర్ నెంబర్ 207 దగ్గర ఫుట్పాత్ పై అక్రమంగా కొందరు వ్యక్తులు వ్యాపారం చేస్తున్నారని వాటిని తొలగించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఆన్లైన్లో అందరూ సిటిజెన్లు ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ బండి మీద నిర్వహించే కార్మికులకు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడకి వెళ్లి మున్సిపల్ కార్మికులు కొబ్బరి బొండాలను ఎన్ఫోస్మెంటు బండిలో వేస్తుంటే ఫుట్ పాత్ పై మీద వ్యాపారం చేస్తే ముగ్గురు వ్యక్తులు వచ్చి మున్సిపల్ కార్మికులపై రాళ్లతో, కట్టెలతో, కొబ్బరి బోండాలను తీసుకొని దాడి చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఇలాంటి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ రంగం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలపడం జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరి దారుణం. కార్మికుల పై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం కార్మికులపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుంది అని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనులు చెప్పడం ఒకటే కాదు వారిపై దాడులు జరిగితే అదే విధంగా స్పందించాలని అన్నారు. అధికారులు స్పందించకుంటే మున్సిపల్ కార్మికుల తోటి ఆందోళన ఆందోళన కార్యక్రమ%శీ% డైరీ ఫారం చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

కోల్‌కతా లెక్క మార్చేసింది

సొంతగడ్డపై బెంగళూరుకు చెక్

7 వికెట్లతో నైట్‌రైడర్స్ విజయం

చెలరేగిన నరైన్, సాల్ట్, వెంకటేశ్ కోహ్లి వీరోచిత ప్రదర్శన వృథా

బెంగళూరు: కోల్‌కతా ఓపెనర్లు నరైన్ (22 బంతుల్లో 47బీ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), సాల్ట్ (20 బంతుల్లో 30బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడైన బ్యాటింగ్ ముందు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి (59 బంతుల్లో 83బీ 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) క్లాసిక్ ఇన్నింగ్స్ చిన్నదిగా మారిపోయింది. దీంతో ఈ సీజన్‌లో తొలి సారి సొంతగడ్డపై ఆతిథ్య జట్టుకు చుక్కెదురైంది. కోల్‌కతా గత తొమ్మిది మ్యాచ్‌ల సంప్రదాయాన్ని ఈ మ్యాచ్‌తో మార్చేసింది. చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ 7 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై జయభేరి మోగించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఆరంభం నుంచి కోహ్లి, ఆఖర్లో దినేశ్ కార్తీక్ (8 బంతుల్లో 20బీ 3 సిక్స్‌లు) మెరిపించారు. అనంతరం కోల్‌కతా 16.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (30 బంతుల్లో 50బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) రాణించాడు. తొలి బంతికే బౌండరీతో కోహ్లి బెంగళూరు ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుట్టాడు. సహచరులంతా తక్కువ స్కోరుకే అవుటవుతున్నా... తన వీరోచిత ప్రదర్శనతో పరుగుల్ని వేగంగా పేర్చిన కోహ్లి పెద్ద భాగస్వామ్యాలతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. కెప్టెన్ డుప్లెసిస్ (8) రెండో ఓవర్లోనే అవుట్ కాగా, గ్రీన్ (21 బంతుల్లో 33బీ 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), మ్యాక్స్‌వెల్ (19 బంతుల్లో 28బీ 3 ఫోర్లు, 1 సిక్స్) ఎంతోసేపు నిలువలేదు. కోహ్లి ఒక్కడే నిలిచి ఇన్నింగ్స్‌ను ఆఖరి దాకా నడిపించాడు. తన మార్కు క్లాసిక్ షాట్లతో, తనకు మాత్రమే సాధ్యమైన ఆటతీరుతో బెంగళూరు ప్రేక్షకుల్ని ఆద్యంతం కేరింతల్లో ముంచేశాడు. 36 బంతుల్లో విరాట్ అర్ధ సెంచరీ పూర్తయ్యింది. గత మ్యాచ్‌లో పేలవ బౌలింగ్‌లో ఒక్క వికెట్ తీయకుండా 53 పరుగులిచ్చిన మిచెల్ స్టార్క్ ఈ సారి కూడా వికెట్ తీయకుండా 47 పరుగులు సమర్పించుకున్నాడు. కోల్‌కతా ముందున్న లక్ష్యం కష్టమైంది. కానీ సులువుగా ఛేదించింది. ఓపెనర్లు సాల్ట్, నరైన్‌ల బ్యాటింగ్ సునామీ 'పవర్ ప్లే'లోనే మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తెచ్చుకుంది. ఓపెనర్లు ఇద్దరూ దంచేసే పనిలో పడటంతో సిక్స్‌లైతే మంచినీళ్ల ప్రాయంలా వచ్చేశాయి. సిరాజ్ తొలి ఓవర్‌లో సాల్ట్ రెండు సిక్స్‌లు, ఒక బౌండరీలతో ఉతికేశాడు. సునీల్ నరైన్... తానేం తక్కువ కాదని జోసెఫ్ మూడో ఓవర్లో 2 భారీ సిక్సర్లతో చాటుకున్నాడు. ఈ మెరుపుల మేనియాలో నైట్‌రైడర్స్ జట్టు కేవలం 3.3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను దాటేసింది. 6 ఓవర్లలో వికెటే కోల్పోకుండా 85 పరుగులు చేసింది. అంతలోనే చేయాల్సిన పరుగులు వందలోపే దిగొచ్చింది. ఏడో ఓవర్లో నరైన్‌ను డాగర్, ఎనిమిదో ఓవర్లో సాల్ట్‌ను వైశాక్ అవుట్ చేశారు. కానీ అప్పటికే స్కోరు 92/2. లక్ష్యంలో సగం పనైపోయింది. మిగతా సగాన్ని వెంకటేశ్ అయ్యర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (24 బంతుల్లో 39 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) పూర్తి చేశారు. దీంతో 19 బంతులు మిగిలుండగానే నైట్‌రైడర్స్ లక్ష్యాన్ని చేరుకుంది.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి నాటౌట్ 83బీ డుప్లెసిస్ (సి) స్టార్క్ (బి) హర్షిత్ 8బీ గ్రీన్ (బి) రసెల్ 33బీ మ్యాక్స్‌వెల్ (సి) రింకూసింగ్ (బి) నరైన్ 28బీ పటిదార్ (సి) రింకూసింగ్ (బి) రసెల్ 3బీ రావత్ (సి) సాల్ట్ (బి) హర్షిత్ 3బీ దినేశ్ కార్తీక్ రనౌట్ 20బీ ఎక్స్‌ట్రాలు 4బీ మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 182. వికెట్ల పతనం: 1-17, 2-82, 3-124, 4-144, 5-151, 6-182.

బౌలింగ్: స్టార్క్ 4-0-47-0, హర్షిత్ 4-0-39-2, అనుకూల్ 2-0-6-0, నరైన్ 4-0-40-1, రసెల్ 4-0-29-2, వరుణ్ 2-0-20-0.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) గ్రీన్ (బి) వైశాక్ 30బీ నరైన్ (బి) డాగర్ 47బీ వెంకటేశ్ (సి) కోహ్లి (బి) యశ్ దయాళ్ 50బీ శ్రేయస్ నాటౌట్ 39బీ రింకూ సింగ్ నాటౌట్ 5బీ ఎక్స్‌ట్రాలు 15బీ మొత్తం (16.5 ఓవర్లలో 3 వికెట్లకు) 186. వికెట్ల పతనం: 1-86, 2-92, 3-167. బౌలింగ్: సిరాజ్ 3-0-46-0, యశ్ దయాళ్ 4-0-46-1, జోసెఫ్ 2-0-34-0, మయాంక్ డాగర్ 2.5-0-23-1, వైశాక్ 4-0-23-1, వైశాక్ 1-0-7-0.

వెస్టిండీస్ ఆఫ్‌స్పిన్నర్ సునీల్ నరైన్ టి20 క్రికెట్‌లో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఆర్‌సీబీతో మ్యాచ్‌తో అతను ఈ ఫార్మాట్‌లో అతను 500 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన 4వ ఆటగాడిగా అతను నిలిచాడు. నరైన్‌కు ముందు పొలార్డ్ (660), డ్వేన్ బ్రేవో (573), షోయబ్ మలిక్ (542) అతనికంటే ముందు 500 మ్యాచ్‌లు ఆడారు.

35 ఏళ్ల నరైన్ ఈ సుదీర్ఘ కెరీర్‌లో ఏకంగా 17 టి20 జట్లకు ప్రాతినిధ్యం వహించి 537 వికెట్లు పడగొట్టాడు. వరల్డ్ కప్ సహా మొత్తం 10 టైటిల్స్ విజయాల్లో అతను భాగంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో 2012నుంచి వరుసగా 13 సీజన్లుగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున 164 మ్యాచ్‌లు ఆడాడు. బ్యాటింగ్‌లో కూడా ఓపెనర్‌గా, పించ్ హిట్టర్‌గా బరిలోకి దిగి కేకేఆర్ పలు విజయాల్లో అతను కీలక పాత్ర పోషించాడు.

కలిసిపోయిన గంభీర్, కోహ్లి

హగ్ చేసుకుని మరి! వీడియో వైరల్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ మధ్య గత కొంత కాలంగా వైర్యం నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇదింతా ఒకప్పుడు. ఇప్పుడు వారిద్దరూ కలిసిపోయారు. అవును మీరు విన్నది నిజమే. ఐపీఎల్-2024లో భాగంగా చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, కేకేఆర్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ స్ట్రాటజిక్ టైమ్‌లో గౌతం గంభీర్, కోహ్లి ఇద్దరూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ హగ్ చేసుకున్నారు. దీంతో వారిద్దరి మధ్య 11 ఏళ్లగా కొనసాగుతున్న వైర్యానికి తెరపడింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియా వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్లు తమ అభిమాన క్రికెటర్లపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. క్రికెట్ జెంటిల్మెన్ గేమ్ అని, ఎప్పుడు మీ ఇద్దరూ ఇలానే కలిసి ఉండాలని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో కోహ్లి ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. గౌతం గంభీర్ కేకేఆర్ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా తొలిసారిగా 2013 ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్-ఆర్‌సీబీ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్ మధ్య గొడవ జరిగింది. ఆ తర్వాత 2015 ఐపీఎల్ సీజన్‌లో మళ్లీ విరాట్, గౌతీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ మ్యాచ్‌లో కేకేఆర్‌పై ఆర్‌సీబీ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లి అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీన్ని తట్టుకోలేకపోయిన గౌతమ్ గంభీర్, డగౌట్‌లో కూర్చీని తన్ని, ఫైన్ కూడా కట్టాడు. అనంతరం 2023 ఐపీఎల్ సీజన్‌లో మరోసారి విరాట్ , గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. నవీన్ ఉల్ హాక్-కోహ్లి మధ్య గొడవ జరగగా.. అందులో గంభీర్ జోస్యం చేసుకోవడంతో ఆ గొడవ మరింత తీవ్రమైంది. అయితే మళ్లీ ఏడాది తర్వాత ఇద్దరూ ఒకే మైదానంలో ఉండడంతో అందరి కళ్లు ఈ మ్యాచ్‌పైనే ఉన్ను. కానీ అందరి ఊహలను తలకిందులు చేస్తూ ఇద్దరూ మంచి మిత్రులయ్యారు.

మరో వివాదంలో హార్దిక్ పాండ్యా

క్రికెట్ ప్రపంచంలో లెజెండరీ ప్లేయర్ లసిత్ మలింగ తెలియని వారుండరు. అయితే, మలింగ తో ముంబై కెప్టెన్ హార్తిక్ పాండ్యా అమర్యాదగా వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరిద్దరి మధ్య ఏం జరిగిందనేది హాట్ టాపిక్ గా మారింది. 5 ఐపీఎల్ టైటిళ్లను అందించిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించిన ముంబై ఇండియన్స్ ఇటీవల హార్దిక్ పాండ్యాకు టీమ్ పగ్గాలు అప్పగించింది. దీంతో ముంబై టీమ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షాక్ ఇచ్చారు. లక్షల మంది ముంబై అధికారిక అకౌంట్లను అన్ ఫాలో అయ్యారు. దీని తర్వాత కూడా హార్దిక్ పాండ్యా పై తీవ్ర విమర్శలు గుప్పించారు కానీ, పాండ్యా మాత్రం పెద్దగా స్పందించలేదు. ఇక ఐపీఎల్ ప్రారంభం అయిన తర్వాత రోహిత్ శర్మతో ఫీల్డింగ్ మార్పు విషయంలో నడుచుకున్న తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఓరేయ్ పిల్ల బచ్చా.. నువ్ రోహిత్ శర్మకు చెప్పడమేంది అంటూ పాండ్యాపై ట్రోలర్స్ మీమ్స్ తో విరుచుకుపడ్డారు. ఇక టీమ్ లో స్టార్ బౌలర్లు ఉండగా, వారి సేవలను ఉపయోగించుకోకుండా పక్కన పెట్టడం, దీంతో గెలిచే మ్యాచ్ ను ఓడిపోవడంతో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ పై మాజీలు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ముంబై ఫ్యాన్స్ అయితే, హార్దిక్ కెప్టెన్సీ ఇప్పటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో అతన్ని దారుణంగా ట్రోల్స్ తో విమర్శలు గుప్పించారు. ఇలాంటి అనేక ప్రభావాలో ఏమో గానీ, పాండ్యా కెప్టెన్సీ తర్వాత ముంబై డ్రెస్సింగ్ రూమ్ లో కూడా ఇంతకుముందులా పరిస్థితులు లేవని తాజాగా చోటుచేసుకుంటున్న ఘటనలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా మరో వివాదంలో చిక్కుకున్నాడు. క్రికెట్ ప్రపంచంలో లెజెండరీ ప్లేయర్ లసిత్ మలింగ తెలియని వారుండరు. అయితే, మలింగ తో ముంబై కెప్టెన్ హార్తిక్ పాండ్యా అమర్యాదగా వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్-ముంబై ఇండియన్స్ మ్యాచ్ ముగిసిన తర్వాత హార్దిక్ పాండ్యాను లసిత్ మలింగ్ హగ్ చేసుకోవడానికి వచ్చాడు. అయితే, హార్దిక్ పాండ్యా మలింగను పక్కకు తోసేశాడు. మలింగ వెంటనే పక్కకు తప్పుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో మరోసారి ట్రోలర్స్ పాండ్యాపై విమర్శలతో విరుచుకుపడుతున్నారు. సీనియర్ల పట్ల ఎలా ప్రవర్తించాలో ముందుగా నేర్చుకో అంటూ చురకలు అంటిస్తున్నారు. మరో వీడియోలో లసిగ్ మలింగ, కీరన్ పోలార్డ్ లు కూర్చొని వున్నారు. బ్యాటింగ్ వెళ్లడానికి సిద్ధంగా ఉన్న హార్దిక్ పాండ్యా వాటర్ బాటిల్ తో చేతులో కడుక్కోవడం, ఈ క్రమంలోనే మలింగ్ కూర్చో అనే సైగలు చేయడం, మలింగ్ అక్కడి నుంచి వెళ్లిపోవడం సంబంధిత వీడియోలో కనిపించింది. దీంతో ముంబై ఇండియన్స్ టీమ్ లో ఏం జరుగుతోందని ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ పై గందరగోళానికి గురవుతున్నారు. పాండ్యా తన తీరును మార్చుకోవాలని కోరుతున్నారు.

'గీతాంజలి మళ్లీ వచ్చింది' నుంచి

సెకండ్ సింగిల్ లాంచ్ టైం ఫిక్స్

టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి శంభో, శంభో సాంగ్‌ను సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు. హారర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు.

నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది

విజయ్ దేవరకొండ



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ, దిల్ రాజ్ పాల్గొన్నారు. అయితే ఈ ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ సినిమాతో పాటు తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. యూనివర్సల్ కంటెంట్‌తో 'ఫ్యామిలీస్టార్' వస్తుంది. ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. ఏప్రిల్ 5న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నాం. రెండు వారాల తర్వాత మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నాం. ఇక పెళ్లి గురించి చెప్పాలంటే.. నాకు కూడా పెళ్లి చేసుకోవాలని ఉంది. ప్రేమ వివాహమే చేసుకుంటా.. అలాగే నా పేరెంట్స్‌కు ఆ అమ్మాయి తప్పక నచ్చాలి అంటూ విజయ్ తెలిపాడు.

బన్నీ మైనపు బొమ్మ

'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఆ సినిమాతోనే ఉత్తమనటుడిగా జాతీయ అవార్డును అందుకొని, తెలుగులో ఆ క్రెడిట్ సాధించిన తొలి హీరోగా నిలిచారు. ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అభిమానులకు ఆయన ఐకాన్ స్టార్. ఇప్పుడు బన్నీ కీర్తికిరీటంలోకి మరో కలికితురాయి వచ్చి చేరింది. ప్రపంచప్రఖ్యాతి చెందిన వారి మైనపు బొమ్మలను ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక మ్యూజియం దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్. ఆ మ్యూజియం వారు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మైనపు బొమ్మను తమ మ్యూజియంలో ఏర్పాటుచేశారు. ఈ బొమ్మను చూడటానికి మీడియా వారితోపాటు ఎంతోమంది ఇన్‌ఫ్లూయెన్సర్స్ మ్యూజియంకు లైన్ కట్టారు. ఈ మైనపు బొమ్మ పర్‌ఫెక్ట్‌గా రావడానికి అల్లు అర్జున్ నుంచి 200 రకాల కొలతలను సేకరించామని సంస్థ జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ మ్యూజియంలో మైనపుబొమ్మ ఏర్పాటు చేయడం పెద్ద గౌరవం అని, ఈ గౌరవం పొందిన తొలి సౌత్ ఇండియన్ నటుడు అల్లు అర్జునే అని వారు తెలిపారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ కూడా తన మైనపు బొమ్మను సందర్శించి, నిజంగా తనను తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉందని, రియలిస్టిక్‌గా చేశారని సంస్థవారిని ప్రశంసించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.